SCAN ME

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 23 | శుక్రవారం, 12 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 23 | FRIDAY, JUNE 12, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

• ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ • మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

2

# దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది



• విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్'2047 లక్ష్యం సాధ్యం • వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం • సామాజిక వెనకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది • తెలంగాణ అభివృద్ధి నమనాపై ప్రత్యేకంగా ప్రస్తావన • నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం రేవంత్ ప్రసంగం • తెలంగాణాకు ఐఐఎం అసవరాన్ని గుర్తించాలని వినతి • ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

**న్యూఢిల్లీ, జూన్11:** దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్'2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ డబ్బు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్'6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం'6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్' 2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ' విజన్' 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యనివర్సిటీ ఆఫ్ లండన' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం'6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్'2, మసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమరు ' రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెవి కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.



2 లో..

## మనోహర్ లాల్ ఖట్టర్‌తో సిఎం రేవంత్ భేటీ

# పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం

• కొత్తగా పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ • విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్ • వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047' • నీతి ఆయోగ్ భేటీలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి



**న్యూఢిల్లీ, జూన్11:** పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని అలాగే ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో గురువారం నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు. పేదరిక నిర్మూలన, భారీ స్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్ ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో ఏపీ పారదర్శక విధానాల వల్ల రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులని ఆకర్షించామని వెల్లడించారు. ఆర్టీజీఎస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 'అవేర' వంటి ప్రిడిక్టివ్ టూల్స్‌తో ఏపీలో సాంకేతిక పాలన కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దని సూచించారు. మౌలిక వసతులు, స్థిరమైన విధానాలపై దృష్టి పెట్టాలని ఆయా రాష్ట్రాలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఇళ్లు, తాగునీరు, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ సహా 7 ప్రాథమిక అవసరాలు కల్పించడమే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న 10శాతం మంది.. వెనుకబడిన 20శాతం మందిని ఆదుకునేలా వినూత్న కార్యక్రమం తీసుకువచ్చినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఏపీలో నివారణ ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ హెల్త్ రికార్డుల కోసం 'ప్రాజెక్ట్ సంజీవని' అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసేలా ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తున్నట్లు వివరించారు. మిగతా 2లో..



## అద్దె భవనాలకు ఇక స్వస్తి

• ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు • ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం • మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

2 లో..

# రైతు డిస్కం వద్దు..

• యూరియా యాప్ తీసేయాలి • బకాయి పడ్డ రైతు భరోసా తక్షణమే ఇవ్వాలి • కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలి • కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటాకు 6 కిలోల చొప్పున తరగు తీస్తూ రైతులకు వెయ్యి కోట్లకు పైగా నష్టం చేసింది • నల్గొండ లో బత్తాయి, నిమ్మ, పత్తి రైతుల కష్టాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టాలి టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత



**నల్లగొండ బ్యూరో, (వార్తా వేదిక సూర్య)-జూన్ 11:** నల్గొండ జిల్లా కేంద్రంలో హోటల్ మనోరమ లో తెలంగాణ రక్షణ సేన అధ్యర్యంలో తెలంగాణ రైతు సమస్యలపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వాలకు ఒక విధానం, ఉక్కు సంకల్పం ఉంటే ఎలాంటి సమస్యనైనా తీర్చవచ్చు అని, కానీ రైతుకు ఏదో దయచూపుతున్నాం అని. బిచ్చం వేస్తున్నమన్నట్లు గా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. రైతు కు ఏదో నాలుగు డబ్బులు ఇచ్చి చేతులు దులుపుకోవటం కాదు. పసిబిడ్డను కాపాడుకున్నట్లు కాపాడుకోవాలని ఆమె చెప్పారు. మన దేశంలో రైతులు వ్యవసాయం వదిలేస్తున్నారన్న నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. వ్యవసాయాన్ని కాపాడుకోవాలంటే దాన్ని ఒక పరిశ్రమగా చూడాలని. ఒక పారిశ్రామికవేత్తకు వాళ్ల పరిశ్రమ పెట్టుకోవటానికి ప్రభుత్వం ఏ విధంగా అన్ని వసతులు కల్పిస్తుందో అదే విధంగా రైతుకు కల్పించాలని కోరారు. మట్టి తల్లి ని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని ఏదో కర్మకు వదిలేస్తున్నారు. మేము రైతును రాజు చేస్తామని చెబుతున్నాం. అంటే దాని వెంటబడి వ్యవసాయాన్ని బాగు చేసే వరకు వదలం అని అన్నారు. వ్యవసాయాన్ని పరిశ్రమగా చూడాలని నేను ఎంపీగా ఉన్నప్పుడే పార్లమెంట్‌లో మాట్లాడాను. ఒక పారిశ్రామిక వేత్తకు ఏ విధమైన గౌరవం దక్కుతుందో రైతుకు కూడా అలాంటి గౌరవమే దక్కాలి అని. రాష్ట్ర వ్యాప్తంగా క్రాప్ కాలనీలు ఏర్పాడాలి. పార్టీలతో సంబంధం లేకుండా రైతు సంఘాలు ఏర్పాటు కావాలి అని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతు పండించిన పంటకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని. నేను నిజామాబాద్ ఎంపీగా ఉన్నప్పుడు జగిత్యాల మామిడి పండ్లకు బ్రాండ్ క్రియేట్ చేశాను. ఢిల్లీలో వాటిని అమ్మేలా ఏర్పాటు చేశాను. ఇప్పటికీ కూడా ఢిల్లీలో జగిత్యాల బ్రాండ్ మామిడి పండ్లను అమ్ముతున్నారు. జగిత్యాల మిగతా 2లో..

# ఫ్యూచర్ సిటీని 100శాతం రద్దు చేస్తాం

## అక్కడి భూములు ఫార్మా కోసం సేకరించాం

• వాటిని మార్పు చేస్తే చట్టం ఒప్పుకోదు • జర్నలిస్టులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలి • వినాక్షనటరాజన్‌కు తెలంగాణ కాంగ్రెస్ వెన్నుపోటు • వందకోట్ల ప్రజాధనంతో సిఎం సొంతిల్లు నిర్మాణం • మాజీ మంత్రి హరీశ్‌రావు ఘాటు విమర్శలు



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య )-జూన్11:** ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆరఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామి ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను కూడా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ భూములపై కేసులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు ఇవ్వొచ్చు కదా అన్నారు. . ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం. పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి వినాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. వినాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమాచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. వినాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సవిపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆరఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం మిగతా 2లో..



## డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాల్సిందే

• అన్యాయన్ని ప్రశ్నించే వారంతా కాక్రోచ్‌లే • మరోమారు విమర్శలు గుప్పించిన జగన్

డీఎస్సీ నియామకాల అంశంపై మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మరోసారి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. డీఎస్సీ అభ్యర్థులు యువత భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని, వారికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

2 లో..

# ఈడీ దూకుడు!

• లిక్కర్ కేసులో రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డి అరెస్టు • చంచల్‌గూడ జైలుకు తరలింపు • మద్యం రవాణా, కుంభకోణం కేసుల్లో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు • మాజీ మంత్రి కారుమూరి నివాసంలో సోదాలు • హైదరాబాద్ సహా 15 చోట్ల తనిఖీలు • భారీగా ఆస్తుల గుర్తింపు • కీలక పత్రాలు, సాంకేతిక ఆధారాల జప్తు • ఓ ఐపీఎస్ బినామీ కంపెనీల పాత్ర గుర్తింపు

2 లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
12 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 23
Follow:

## పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

ఏపీలో సంతానోత్పత్తి రేటు 1.5శాతం కంటే తగ్గడంపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మానవ వనరుల కొరత, వృద్ధాప్య సమస్యలను అధిగమించేందుకు ఏపీలో కొత్త 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకువస్తామని వివరించారు. వికసిత్ భారత్ 2047 సాధన కోసం కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృధా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

## ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్11:

ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. గురువారం జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సవిక్ష నిర్వహించారు.సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు. మున్నేరు ‘ పాలేరు అనుసంధానం.. ఖమ్మం, సూర్యాపేట రైతులకు వరమన్నారు. విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం, ఖమ్మం వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని.. ప్రతి ప్రాజెక్టుకు గడువులు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## కవిత టిఆరఎస్ పార్టీకి చిక్కులు

### పార్టీ గుర్తింపుపై ఇసికి అభ్యంతరాలు

న్యూఢిల్లీ, జూన్11: ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' టిఆరఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆరఎస' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'టిఆరఎస్ అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రావిణ ప్రాంతాల్లో ప్రజలు బీఆరఎస్‌ను 'టీఆరఎస'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది.

# ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

- మెట్రో ఫేజ్‘2 ను వెంటనే ఆమోదించాలి
- వివిధ ప్రాజెక్టులపై ప్రధానితో సిఎం చర్చలు
- ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్11: తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్‘2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్‘2లో 7 కారిడార్లలో 122.9 కిలోవిటర్ల మెట్రో విస్తరణకు 38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్ఏఐకి 626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచఎండీఏ మాస్టర్ ఏ‘లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్? అమరావతి?బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి విదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. 120 విటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ది చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం‘2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

### మనోహర్ లాల్ ఖఅట్టర్‌తో సిఎం రేవంత్ భేటీ

ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్న సిఎం రేవంత్ రెడ్డి గురువారం నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాష్ట్రానికి సంబంధించినే పలు ప్రాజెక్టులపై చర్చించారు. ఇకపోతే కేంద్ర విద్యుత్, గృహనిర్మాణ / పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. తెలంగాణలె చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, గృహనిర్మాణంపై చర్చించారు.

# అద్దె భవనాలకు ఇక స్వస్తి

- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు
- ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్11:



రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సవిక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అ‘దదె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అ‘దదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాల్లో, శిథిలావస్థాలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అ‘దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సవికృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‘మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సవికృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్‘మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండు డిఐజి, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నాలుగు వేల చదరపు అడుగుల నుంచి పది వేల చదరపు అడుగులు ఉండేలా ఒకే నమనాలో నిర్మించాబోతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని త్వరలోనే క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించబోతున్నామని వెల్లడించారు.

# రైతు డిస్కం వద్దు..



(మొదటి పేజీ తరువాయి)

మామిడి పండు 90 రోజులు నిల్వ ఉంటుంది. అందుకు తగిన విధంగా మేము మార్కెట్ సౌకర్యాలు కల్పించాం.ఏదైనా వస్తువుకు బ్రాండ్ క్రియేట్ చేస్తే విలువ పెరుగుతుంది. లక్ష్మీపూర్ రైతులు క్రియేట్ చేసిన వరి బ్రాండ్ ను చూసి జగిత్యాల మామిడి పండ్లకు నేను బ్రాండ్ క్రియేట్ చేశాను. ఆ అనుభవంతో చెబుతున్న నల్గొండలో బత్తాయి రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తాం. ఈ ప్రభుత్వం క్వింటాకు 6 కిలోల చొప్పున తరగు తీస్తూ రైతులకు వెయ్యి కోట్లకు పైగా నష్టం చేసింది. పైగా రవాణా, ప్యాకింగ్ ఖర్చులన్నీ రైతుల మీదే వేసి వారిపై మరో 2 వందల కోట్ల భారం మోపింది. రైతులకు నష్టం చేస్తుంది సరిపోలేదన్నట్లుగా వారి నుంచే 12 వందల కోట్లు రేవంత్ రెడ్డి కప్పం కట్టించుకున్నాడు. రైతులకు నష్టం చేస్తున్న ఈ ప్రభుత్వానికి సిగ్గుండాలి. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మీద రివ్యూ చేయాలి. రైతులకు యూరియ దొరకని పరిస్థితి ఉంటే ఒక మంత్రి తన గన్ మెన్ల పేరుతో గోడౌన్ లో నిల్వ చేసుకుంటున్నాడంట.వరి ఎక్కువ అవుతోందని ప్రభుత్వం చెబుతోంది. కానీ పంటమార్పిడి పై నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? ఉంటే ఇప్పటి వరకు రైతులతో ఎందుకు ఈ అంశంపై చర్చించలేదు. ఇలాగే ఉంటే మరో నాలుగు నెలల్లో మళ్లీ 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి వస్తుంది. మళ్లీ కొనుగోలు చేయలేని పరిస్థితి తలెత్తుతుంది.నివారించే పరిస్థితి ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. నల్గొండ లో నీటి ప్రాజెక్ట్ లు ఎండిపోయి నీళ్లు రావటం లేదు.చిన్న లిఫ్ట్ ల మెయింటెనెన్స్ ను పట్టించుకోకపోవటంతో అవి పనిచేయటం లేదు. ఇరిగేషన్ మంత్రి ఈ జిల్లాకు చెందిన వ్యక్తే అయినప్పటికీ పట్టించుకోవటం లేదు. 36 శాతం మంది కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారు.వాళ్లను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలి. రైతు కూలీలకు ఇస్తామన్న 12 వేలు ఇవ్వాలి.వ్యవసాయాన్ని గ్రామీణ ఉపాధి హామీకి అనుసంధానం చేస్తామని చెప్పి కాంగ్రెస్ పట్టించుకోవటం లేదు. రైతులు పడ్డ బాధలు చూడలేక బంధూకులు ఎత్తిన నేల ఇది. రైతుల సమస్యలు పోవాలంటే మనమంతా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మనం పది తీర్మానాలు చేసుకున్నాం. 1. రైతు డిస్కం వద్దు, 2 యూరియ యాప్ తీసేయాలి, 3 బకాయి పడ్డ రైతు భరోసా తక్షణమే ఇవ్వాలి. 4 కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలి. 5 రైతు కూలీలకు రూ. 12 వేలు ఇవ్వాలి. 6. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. 7. మూసీ కాలుష్యాన్ని నివారించాలి. 8 నిమ్మ, బత్తాయి రైతులకు అండగా ఉండాలి.9 పత్తి రైతుల సమస్యలను పట్టించుకోవాలి. 10 రైతు సమస్యలపై ఉమ్మడి కార్యాచరణతో భవిష్యత్ ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఇక ఈ ప్రభుత్వం ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చే పని మొదలుపెట్టాలి. కానిస్టేబుల్ ఉద్యోగాలు 5 వేలు కాదు 20 వేల పోస్టులు వేయాలి. ఎస్సై జాబ్ కు 35 ఏళ్ల ఏజ్ రిలాక్సేషన్ ఎలా ఉందో కానిస్టేబుల్ జాబ్ కు కూడా అదే విధంగా ఇవ్వాలి. జీవో 46 ను వెంటనే రద్దు చేసి నిరుద్యోగులకు మేలు చేయాలి. ఇక ఉద్యమకారుల కోసం కూడా మేము పోరాటం చేయనున్నాం.జులై 2 న ఉప్పల్ భగాయత్ లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోబోతున్నాం. ఈ పోరాటానికి నల్గొండ జిల్లా నుంచి ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆమె పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతుల చాలా కష్టాల్లో ఉన్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో స్థానిక రైతులు చాలా మంది బత్తాయి రైతుల బాధలను వివరించటం తో వారి కష్టాలను తెలుసుకునేందుకు స్వయంగా మాడుగుల పల్లి మండలం ఇందుగుల గ్రామంలో బత్తాయి తోటను పరిశీలించారు. రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ లో బత్తాయి, నిమ్మ, పత్తి రైతుల కష్టాల పై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టాలని కవిత కోరారు. ముఖ్యంగా వారికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. బత్తాయి రైతుల కష్టాల తీరే వరకు వారి తరపున పోరాటం చేస్తామని చెప్పారు.



## ఈడీ దూకుడు!

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్1:

రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం, రవాణా స్కాంలో మనీలాండరింగ్ కోణంపై దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కేసులో కింగ్‌పిన్, గత ప్రభుత్వంలో ఐటీ సలహాదారు రాజ్ కసిరెడ్డి, బేవరేజస్ కార్పొరేషన్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ డి.వాసుదేవ రెడ్డిని గురువారం హైదరాబాద్‌లో అరెస్టు చేసింది. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు నివాసంలో సోదాలు నిర్వహించింది. మద్యం రవాణా, కుంభకోణం కేసుల్లో మనీలాండరింగ్ కోణంలో రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డిలను అరెస్టు చేశామని ఈడీ అధికారులు వెల్లడించారు. వీరిద్దరినీ ఈడీ కార్యాలయం నుంచి గురువారం సాయంత్రం గాంధీ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షల అనంతరం నాంపల్లిలోని ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచారు. 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించడంతో, పటిష్ఠమైన భద్రత మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు. మద్యం రవాణా టెండర్లు, అక్రమాలపై ఏపీ సిట్ నమోదు చేసిన మరో కేసు ఆధారంగా తాజాగా ఈడీ అధికారులు ఈసీఐఆర్ నమోదు చేశారు. మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. ఈ క్రమంలో గురువారం హైదరాబాద్‌తో పాటు 15 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్, రాజ్ కసిరెడ్డి, వాసుదేవ రెడ్డి, ఆయన బంధువు నర్సింహారెడ్డి ల ఇళ్లు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేశారు. హైదరాబాద్ నానక్‌రాం గూడలోని ఆయన ఇంటి నుంచి రాజ్ కసిరెడ్డిని అదుపులోకి తీసుకుని ఈడీ కార్యాలయానికి తరలించి నిశితంగా ప్రశ్నించారు. ఫిలింనగర్‌లోని మాజీ మంత్రి ఇంట్లో దాదాపు ఆరున్నర గంటలు ఈడీ అధికారులు సోదాలు నిర్వహించి కీలకపత్రాలు స్వాధీనం చేసుకున్నారు. వాసుదేవ రెడ్డి, కోకాపేటలోని ఆయన బంధువు విజయ్ నర్సింహారెడ్డి ఇంట్లో జరిపిన సోదాల్లో ఈడీ అధికారులు పలు కీలక ఆధారాలు, ఎలక్ట్రానిక్, డిజిటల్ సాక్ష్యాధారాలు సేకరించారు. అనంతరం ఆయనను అదుపులోకి తీసుకుని ఈడీ కార్యాలయానికి తరలించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి వాసుదేవరెడ్డి తన అధికారిక హోదాను ఉపయోగించి అధిక ధరలకు ముందస్తుగా నిర్ణయించిన సంస్థలకు మద్యం రవాణా టెండర్లు కట్టబెట్టారని ఈడీ అధికారులు గుర్తించారు. దీని వల్ల ప్రభుత్వానికి రూ.349కోట్ల నష్టం జరిగిందని, కిక్‌బాక్స్ రూపంలో వాసుదేవరెడ్డి బినామీ ఖాతాలకు కోట్లాది రూపాయల డబ్బు మరలినట్లు ఈడీ అధికారుల విచారణలో వెల్లడైందని తెలుస్తోంది.

## డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాల్సిందే

అమరావతి, (వార్త వేదిక సూర్య)-జూన్11:

డీఎస్సీ నియామకాల అంశంపై మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మరోసారి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. డీఎస్సీ అభ్యర్థులు యువత భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని, వారికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల యువత నష్టపోతే ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జగన్ మాట్లాడుతూ.. 'ఎవరైనా మమ్మల్ని కాక్రోచ్ పార్టీ అని పిలుస్తారా లేదా అనేది పక్కన పెడితే.. డీఎస్సీ అభ్యర్థులు యువకులు. వారి భవిష్యత్తు, వారి ఉద్యోగ అవకాశాల గురించి మాట్లాడుతున్నాం. వారికి న్యాయం చేయకపోతే ప్రభుత్వం తన బాధ్యతను ఎలా నిర్వర్తించినట్లు అవుతుంది' అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం చేసే తప్పులను ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని వైఎస్ జగన్ అన్నారు. యువత, విద్యార్థులు, ఉద్యోగార్థులు తమ హక్కుల కోసం గళమెత్తడం సహజమని పేర్కొన్నారు. ప్రస్తుతం తరచూ ప్రస్తావనలోకి వస్తున్న 'జెన్ జీ' యువత కూడా ఈ వ్యవస్థలో భాగమేనని.. వారి ఆశయాలు, ఆకాంక్షలను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని వ్యాఖ్యానించారు. 'యువత కలలను, ఆశలను నలిపేస్తే కోట్లాది మంది ప్రజలు ఒకేసారి బయటకు వస్తారు. వారిని ఎవరైనా కాక్రోచ్‌లు అని పిలిస్తే, న్యాయం కోసం పోరాడే వారందరూ కాక్రోచ్‌లే అవుతారు. అలాంటి పోరాటంలో నేను కూడా వారిలో ఒకడిని' అని జగన్ అన్నారు. డీఎస్సీ అభ్యర్థుల సమస్యలపై తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని, యువతకు అన్యాయం జరిగితే మౌనంగా ఉండబోమని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి అభ్యర్థుల సందేహాలకు సమాధానాలు ఇవ్వాలని, వారి భవిష్యత్తుతో ఆటలాడకూడదని సూచించారు. డీఎస్సీ అవకతవకలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ర్యాలీలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దగా పడ్డ ప్రతి వర్గాన్ని కలుపుకుని ఉద్యమాన్ని మరింత బలంగా కొనసాగిస్తామని జగన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం డీఎస్సీ నియామకాలపై రాష్ట్రంలో కొనసాగుతున్న వివాదాల నేపథ్యంలో మాజీ సీఎం జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం: పిసిసి చీఫ్

న్యూఢిల్లీ, జూన్11: ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ విడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఎక్కడా వినాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మహిళా అని కూడా చూడకుండా వినాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.. దేశ చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని చెప్పుకొచ్చారు. బీజేపీ వినాశకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

Follow:
శుక్రవారం
జూన్ 12, 2026
సంపుటి : 2 | సంచిక : 23
www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# అన్నపూర్ణ స్కీమ్‌కు 10 సంవత్సరాలు పూర్తి

## దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

## దివ్యాంగుల సంక్షేమం కోసం నా వంతు సహాయ సహకారాలు అందిస్తా

## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


కూకట్ పల్లి, జూన్ 11 (వార్త వేదిక సూర్య) :

తెలంగాణ స్టేట్ సీనియర్ సిటిజన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు పి. రామచంద్రయ్య ఆధ్వర్యంలో అన్నపూర్ణ స్కీమ్ ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు నెలకు సరిపడే నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, దివ్యాంగుల సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే రామచంద్రయ్య తో కలిసి త్వరలో మరింత పెద్ద స్థాయిలో సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, మహిళా అధ్యక్షురాలు కవిత, సుజాత గౌడ్, పారిజాత, స్వాతి ముదిరాజ్, సీనియర్ నాయకులు దారం వెంకటేశం గుప్త, స్థానిక నాయకులు మహంకాళి సూర్యనారాయణ, జేరుపోతుల రవీందర్ రావు, ఎడ్ల ప్రభాకర్, దారం సతీష్ గుప్తా, దండు కుమార్, ముత్యాల మురళీధర్, మల్లారెడ్డి, నర్ర దేవేందర్ రెడ్డి, మొగుడంపల్లి కిరణ్ గుప్తా, కందుల రమేష్, సోషల్ మీడియా అధ్యక్షులు మొహమ్మద్ బాబా బాలానగర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు సూర్య ప్రకాష్, కోరపాటి తదితరులు పాల్గొన్నారు. అలాగే బాలానగర్ ప్రాంతానికి చెందిన దివ్యాంగులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాలకు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్, జూన్ 11 (వార్త వేదిక సూర్య) :



కాలనీ సంక్షేమ సంఘాలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, 130 – సుభాష్ నగర్ డివిజన్ శ్రీ వెంకటేశ్వర హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ కి చెందిన నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో శిదిలావస్థలో ఉన్న కమ్యూనిటీ హాల్ పునఃనిర్మింప చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘం సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె. కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకయ్య, జనరల్ సెక్రెటరీ చెన్నయ్య, జాయింట్ సెక్రెటరీ బసవరాజ్, ట్రెజరర్ అహ్మద్, కమిటీ సభ్యులు నందు, రమేష్, లలిత, పరమేష్, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవుల అవగాహన సదస్సును విజయవంతం చేయండి... పి. డేవిడ్ రాజ్




నల్గొండ వార్తా వేదిక సూర్య

ఈనెల 13న నల్లగొండలో నిర్వహించే దళిత క్రైస్తవుల అవగాహన సదస్సును విజయవంతం చేయాలని ఏఐసిఎఫ్ ఉమ్మడి నల్లగొండ కోఆర్డినేటర్ పి. డేవిడ్ రాజ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని గడియారం సెంటర్ సమీపంలో గల సెల్ఫ్ బాప్టిస్ట్‌హా చర్చ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని 1950 ప్రేసిడెన్షియల్ ఆర్డర్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూహా నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్లో నిర్వహించే అవగాహన సదస్సుకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, అదేవిధంగా ఏఐసిఎఫ్ జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజుతో పాటు క్రైస్తవ నాయకులు, పలువురు వక్తలు హాజరవుతున్నారని తెలిపారు. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించి వారిపై చూపిస్తున్న వివక్షను వెంటనే తొలగించాలని అందరితోపాటు వారిని కూడా సమానంగా చూడాలని కోరారు. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించకపోతే దళిత సంఘాల నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈనెల 13న జరిగే క్రైస్తవ సదస్సుకు జిల్లావ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు అధిక సంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సెల్ఫ్ బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ క్రిస్టఫర్, ఆర్సీఎం చర్చి ఫాదర్ జీవన్, బిషప్ సమర్పన్ కుమార్, హెబ్రోన్‌హాసేవకులు జాకోబుహారిటైర్డ్ సూపర్డెంట్ ఇంజనీర్ చిట్యాల పాల్ రాజ్ , హెడ్ మాస్టర్ ప్రభు దాస్, డి. ప్రేమ్ కుమార్, మేడి లక్ష్మయ్య, శౌరయ్య, యాచారం యాకోబ్, చింత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ లబ్ధిదారులకు ప్రత్యేక కేవైసీ శిబిరాలు


Pension KYC Camps in Attapur Circle-20, GHMC

| | | | | |
|---|---|---|---|---|
| 1 | 112- Attapur & 113- Hyderguda | K.Shashikala | 9618941945 | Ramalayam Ground, Rambagh, Attapur |
| | | P.Pallavi | 7287894450 | |
| | | C.Madhavi | 7569284269 | |
| | | A.Mallika | 9010818155 | |
| | | M.Revathi | 8106727123 | |
| | | C.Rani | 9010043413 | |
| 2 | 114- Suleman nagar | Syed Sakina Begum | 9989740269 | M M Pahadi |
| | | Asiya Sultana | 7097872233 | 9 No |
| | | Kareem Unnisa | 7386601320 | Baba nagar |
| | | Afsar Begum | 9618580501 | - |
| | | Shakera Begum | 9985941018 | Hassan nagar, Mahmood nagar |
| | | Reshma begum | 7731875677 | |
| 3 | 115- Shastripuram | B.Geeta | 9676542712 | Shastripuram Adiba Hotel |
| 4 | 116- Kattedan & 117- Mallardevpally | G. Thirupathamma | 9848855145 | Ward Office, TNGO Colony |
| | | P.Yashoda | 6305341172 | |
| | | G Jayanthi | 9010862445 | |
| | | K. Navaneeta | 8096698570 | |
| | | R. Prameela | 93946 40167 | |
| | | S. Nirmala | 6303317765 | Mallardevpally Primary School |
| | | K. Hemalatha | 8520908740 | Babul Reddy nagar Govt. school |
| | | K. Sandhya | 8897279123 | |
| | | Nagamani | 6301220755 | |
| | | A.Vajramma | 9032709281 | - |

Rajendra Nagar Ward.
I. Roopa → 7842233686
K. Roja → 8106950749
N. Manjula → 9912419824
P. Sreelatha → 9395510827
M. Hemalatha → 9618262976

## - అత్తాపూర్ సర్కిల్-20లో పెన్షన్ కేవైసీ శిబిరాలు -- లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

రాజేంద్రనగర్, జూన్ 11 ( వార్త వేదిక సూర్య ) :

జీహెచ్ఎంసీ అత్తాపూర్ సర్కిల్–20 పరిధిలోని పెన్షన్ లబ్ధిదారుల కోసం ప్రత్యేక కేవైసీ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పెన్షన్ సేవలు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగేందుకు లబ్ధిదారులు తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. అత్తాపూర్, హైదర్‌గూడ, సులేమాన్‌నగర్, శాస్త్రిపురం, కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఈ కేవైసీ ప్రక్రియ కొనసాగుతోంది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర పెన్షన్ లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు, పెన్షన్ వివరాలతో సమీప కేంద్రాలకు హాజరై కేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు కోరారు. కేవైసీ ప్రక్రియకు సంబంధించి ప్రజలకు సహాయం అందించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. పెన్షన్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. సంప్రదించవలసిన అధికారులు:ఐ. రూప -- 7842233686, కె. రోజా 8106950749, ఎన్. మంజుల -- 9912419824, పి. శ్రీలత -- 9395510827, ఎం. హేమలత -- 9618262976, వి. నిరోష -- 8309490649 పెన్షన్ లబ్ధిదారులు తమ కేవైసీని సకాలంలో పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ సేవలను నిరంతరంగా పొందాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే గో టు విలేజ్ కార్యక్రమాలను విజయవంతం చేయండి



## బోయ లింగస్వామి మాదిగ

## ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి

చౌటుప్పల్, వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి భవన్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా భారతదేశంలో అనేకమైన సామాజిక ఉద్యమాలు సృష్టించి విజయం సాధించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని ఆయన అన్నారు. గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో 30 సంవత్సరాల క్రితం ఏర్పడినటువంటి ఎమ్మార్పీఎస్ (దండోరా) ఉద్యమం ఆనాటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలకు నాంది పలుకుతుందని వారు అన్నారు. ఎక్కడ ఏ జాతికి అన్యాయం జరిగిన న్యాయం వైపు ఉండి కొట్లాడే సంఘం ఎమ్మార్పీఎస్ అని అన్నారు. రాష్ట్రంలో వచ్చిన ఆరోగ్యశ్రీ పథకం కావచ్చు, వికలాంగుల, వితంతువుల పింఛన్లే కావచ్చు అన్నిటికీ ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమే అని వారన్నారు.

అదే విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో వీ=రూా ది కీలక పాత్ర అని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితంగా వచ్చినటువంటి రాజ వర్గీకరణ ఫలాలను మాదిగ, మాదిగ ఉపకులాలన్నీ కూడా అందుకోవాలని అందులో భాగంగానే మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు గ్రామాలకు తరలండి (గో టు విలేజ్) కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నిర్వహిస్తుందని దాన్ని మండల వ్యాప్తంగా విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాము, ఎమ్మార్పీఎస్ మున్సిపల్ అధ్యక్షులు ఎర్ర శంకర్, ఎమ్మార్పీఎస్ తాళ్ళసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దోనకోండ కీరణ్ కూమార్,ఉదరి యాదయ్య, బోయ జోసఫ్, బోయ సృజన్,లు పాల్గొన్నారు

# బిజెపి కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ సమావేశం

సికింద్రాబాద్, జూన్ 11(వార్త వేదిక సూర్య)





భారతీయ జనతా పార్టీ (బిజెపి) కార్యాలయంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ అధ్యక్షతన గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవ సమావేశం మరియు ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ... ఓట్లు తొలగకుండా నూతన ఓట్లకు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఓటు అనేది మన హక్కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు



## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

కుత్బుల్లాపూర్, జూన్ 11 (వార్త వేదిక సూర్య) :

టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు సుధీర్ రెడ్డి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ అజయ్ రాజు, జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి నర్సారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తార్నాక డివిజన్లో ఎస్ఐఆర్ కార్యక్రమం

సికింద్రాబాద్, జూన్ 11(వార్త వేదిక సూర్య)

మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ నాగార్జున నగర్ పలు ప్రాంతాల్లో బిఆర్ఎస్ నాయకులు ముర్రారి స్మితా కోటేష్ గౌడ్ పర్యటించి ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఓటు అనేది మన బాధ్యత ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఆమెతో పాటు స్థానిక నేతలు ఉన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
జూన్ 12, 2026
సంపుటి : 2 సంచిక : 23
Follow:




# విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి




### - ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి బీజేపీ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ డిమాండ్

**రాజేంద్రనగర్, జూన్ 11 ( వార్త వేదిక సూర్య ) :** ఉప్పరపల్లిలోని ప్రభుత్వ పాఠశాల ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలు విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రతిరోజూ ప్రమాదకర పరిస్థితుల్లో చదువుకోవాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల ప్రధాన రహదారికి ఆనుకొని ఉండటంతో విద్యార్థులు బయటకు వెళ్లే సమయంలో తరచూ రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వెంటనే పటిష్టమైన ప్రహరీ గోడ నిర్మించాలని సంబంధిత అధికారులను కోరారు. విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే పరిస్థితులు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, పలుమార్లు పాఠశాలను సందర్శించి సమస్యలను పరిశీలించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు కనిపించకపోవడం విచారకరమని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇచ్చిన హామీలు కేవలం హామీలుగానే మిగిలిపోవడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు పొందే హక్కు కలిగి ఉన్నారని సందీప్ ముదిరాజ్ తెలిపారు. కానీ ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో కనీస అవసరాలు కూడా సరిగా లేకపోవడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రశ్నలు



లేవనెత్తుతోందన్నారు.

పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, విద్యార్థులు పరిశుభ్రమైన మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతుందని, దీనివల్ల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. తక్షణమే శుద్ధి చేసిన తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తరగతి గదుల్లో సరిపడా బల్లలు, కుర్చీలు లేకపోవడం వల్ల విద్యార్థులు నేలపైనే కూర్చొని పాఠాలు వినాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. డిజిటల్ యుగంలో విద్యార్థులకు ఆధునిక విద్య అందించాల్సిన సమయంలో కనీస ఫర్నిచర్ కూడా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

మరుగుదొడ్ల పరిస్థితి కూడా అధ్వాన్నంగా ఉందని, ముఖ్యంగా బాలికలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. పరిశుభ్రమైన మరుగుదొడ్లు లేకపోవడం విద్యార్థుల ఆరోగ్యానికి హానికరమని, దీనిపై అధికా రులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలు పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు భవిష్యత్తును నిర్మించే విద్యా ఆలయాలు. అలాంటి పాఠశాలల్లో మౌలి క వసతుల కొరత ఉండటం సమాజానికి శుభపరిణామం కాదు. విద్యార్థుల భద్రత, ఆరో గ్యం, విద్య విషయంలో రాజీ పడకూడదు. ప్రహరీ గోడ, మంచినీటి సౌకర్యం, బల్లలు, మరుగుదొడ్లు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలి" అని సందీప్ ముదిరాజ్ అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల సమస్యల పరిష్కారం కోసం ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆయన పేర్కొన్నారు. ఇకనైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైతే ప్రజలతో కలిసి ఉద్యమం చేపట్టడానికి కూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. యువమోర్చా నాయకుడు విజయ్ యాదవ్ ప్రత్యేకంగా పాల్గొని పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరారు



## బ్యాండ్ కళాకారుల న్యాయమైన డిమాండ్ల కు నా మద్దతు ఎల్లప్పుడు ఉంటుంది

### బ్యాండ్ కళాకారుల రాష్ట్ర సదస్సు గోడపత్రిక ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్, జూన్ 11 (వార్త వేదిక సూర్య) :** బ్యాండ్ కళాకారుల న్యాయమైన డిమాండ్ల కు తన మద్దతు ఎల్లవేళలా ఉంటుందని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఈనెల 16వ తేదీన సుందరయ్య కళా నిలయంలో నిర్వహించనున్న బ్యాండ్ కళాకారుల రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ ను గురువారం మాజీ కార్పొరేటర్ నివాస కార్యాలయంలో బ్యాండ్ కళాకారులు, యజమానుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ వివాహ, ఇతర శుభకార్యలతో పాటు వివిధ బోనాల పండుగ తదితర శుభకార్యాలే కాకుండా అంతిమయాత్ర లాంటి ప్రతి కార్యక్రమాలలో బ్యాండ్ కళాకారులు నిత్యవసరంగా మారారని అన్నారు. నిత్యం ప్రజలలో మమేకమై వారి శుభకార్యాలకు ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడుతున్న బ్యాండ్ కళాకారుల పట్ల పోలీసులు అక్రమ కేసులు బనాయించడం సరైనది కాదని అన్నారు. ముఖ్యంగా వారి ప్రధాన డిమాండ్ లైన పోలీస్ కేసులు, బ్యాండ్ సీజ్ చేయడం, శబ్ద కాలుష్యం లాంటి పై కేసులు, తదితర డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అంగీకరించి వారికి మద్దతుగా నిలవవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, బ్యాండ్ కళాకారుల సంఘం జిల్లా ప్రెసిడెంట్ రాచర్ల శేఖర్, ఉపాధ్యక్షులు మైముద్ కాజ మియా, హరీష్, గోపాల్, నాగేందర్, గణేష్, కాశయ్య, గిరీష్, రహీం, హరీష్, బసవరాజ్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెలల తరబడి నిలిచిపోయిన డ్రైనేజీ పనులు




### - ప్రజల ప్రాణాలతో చెలగాటమా? - ఒయాసిస్ అపార్ట్‌మెంట్ సమీపంలో కార్తీక్ రెడ్డి ఆకస్మిక పరిశీలన.. - వెంటనే పనులు ప్రారంభించాలంటూ జోనల్ కమిషనర్‌కు గట్టి ఆదేశాలు.. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యమన్న కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూన్ 11 ( వార్త వేదిక సూర్య ) :** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఒయాసిస్ అపార్ట్‌మెంట్ సమీపంలో నెలల తరబడి నిలిచిపోయిన డ్రైనేజీ లైన్ పనుల కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్తీక్ రెడ్డి గురువారం ఉదయం సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.

డ్రైనేజీ పనులు అసంపూర్తిగా ఉండటంతో రోడ్డు మొత్తం దెబ్బతిని ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు కార్తీక్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఇప్పటికే పలువురు ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల సమస్యలు విన్న కార్తీక్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజలు ఇన్ని రోజులుగా ఇబ్బందులు పడుతుంటే సంబంధిత అధికారులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పుకునే అధికారులు, నెలల తరబడి ఒక డ్రైనేజీ పనిని పూర్తి చేయలేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. అనంతరం జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో నేరుగా మాట్లాడిన కార్తీక్ రెడ్డి, పనులు ఇన్ని రోజులుగా నిలిచిపోవడానికి గల కారణాలపై వివరణ కోరారు. ప్రజల సహనాన్ని పరీక్షించే విధంగా వ్యవహరించడం సరికాదని, వెంటనే కాంట్రాక్టర్‌తో సమీక్ష నిర్వహించి పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కాంట్రాక్టర్ మరియు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న పనులను అత్యవసరంగా ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలే నా సమస్యలు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ అంశాన్నీ వదిలిపెట్టను. అధికారులు బాధ్యతగా వ్యవహరించి అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి. ప్రజల కోసం ఎప్పుడైనా, ఎక్కడైనా అందుబాటులో ఉంటాను అని స్పష్టం చేశారు. కార్తీక్ రెడ్డి చొరవతో సమస్య పరిష్కార దిశగా అడుగులు పడటంపై స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి అధికారులను నిలదీసి వెంటనే స్పందించేలా చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బృందావన్ కాలనీలో ప్రజా సమస్యలపై విస్తృత పర్యటన

### - ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూన్ 11 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని బృందావన్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బస్తీలో నెలకొన్న పలు మౌలిక వసతుల సమస్యలను పరిశీలించేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి బస్తీ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలో ఏర్పడిన లోపాలు, దెబ్బతిన్న పైప్‌లైన్లు, కొత్త సీసీ రోడ్ల నిర్మాణం, రోడ్ల ప్యాచ్‌వర్క్ పనులు, ఎలక్ట్రిక్ కేబుల్ లైన్ల సమస్యలు, మ్యాన్ హోల్ కవర్ల దెబ్బతినడం వంటి పలు అంశాలపై స్థానిక ప్రజల నుండి వివరాలు తెలుసుకున్నారు. బస్తీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలిస్తూ ప్రతి సమస్యను నిశితంగా అధ్యయనం చేశారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ముఖ్యంగా కొత్త సీసీ రోడ్ల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా దెబ్బతిన్న డ్రైనేజీ పైప్‌లైన్లు, మాన్హోల్ కవర్లు మరియు ఇతర మౌలిక వసతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమయంలో స్థానిక నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గోద పాండు యాదవ్, సీనియర్ నాయకులు రావుల భాస్కర్, సంతు గౌడ్, కొవ్వాకుల బాబు, కృష్ణ, రవి, శివరాజ్, గోపాల్, గుణవంతరావు, బుగ్గయ్య, గాంధీ, రాజుస్వామి, మల్లికార్జున్, కిరణ్, రమేష్, రమేష్ యాదవ్, మారుతి, నిరంజన్, అర్జున్, లక్ష్మమ్మ, వెంకటమ్మతో పాటు స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

## 50-60 కాలనీలను వేధిస్తున్న డ్రైనేజీ సమస్యపై కార్తీక్ రెడ్డి స్పందన

**రాజేంద్రనగర్, జూన్ 11 ( వార్త వేదిక సూర్య ) :** దాదాపు 50 నుంచి 60 కాలనీల ప్రజలు డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్వయంగా సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. స్థానిక ప్రజల నుంచి సమస్యల వివరాలను తెలుసుకున్న ఆయన వెంటనే సంబంధిత కమిషనర్‌కు ఫోన్ చేసి డ్రైనేజీ సమస్యపై తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.



పెండింగ్‌లో ఉన్న పనులను వేగ వంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ, డ్రైనేజీ సమస్యను అత్యవ సరంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, సంబంధిత అధికా రులతో నిరంతరం సమన్వయం చేస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్తీక్ రెడ్డి జోక్యంతో సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభం కావడంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# డేటింగ్ యాప్‌ల ద్వారా మహిళలకు ఎర

**అంతర్రాష్ట్ర కేటుగాళ్ల ముఠా అరెస్ట్!**

**- ఫిల్మ్ ప్రొడ్యూసర్ కొడుకునంటూ నమ్మించి మోసాలు**

**- ఉద్యోగం ఆశ చూపి నిలువు దోపిడీ**

**- రూ. 70 వేల నగదు, మంగళసూత్రం, కారు స్వాధీనం**

**- రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్ వెల్లడి**

రాజేంద్రనగర్, జూన్ 11 ( వార్త వేదిక సూర్య ) :




సోషల్ మీడియా, డేటింగ్ యాప్‌ల ద్వారా ఒంటరి మహిళలకు ఎర వేస్తూ.. ఉద్యోగాల ఆశ చూపిస్తూ మోసాలకు, దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర కేటుగాళ్లను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 70,000 నగదు, రెండు బంగారు పుస్తెలు, గుండ్లు (మంగళసూత్రం) మరియు నేరానికి ఉపయోగించిన టయోటా ఎటియోస్ కారును స్వాధీనం చేసు కున్నారు. రాజేంద్రనగర్ జోన్ డిసిపి ఎస్. శ్రీనివాస్, ఐపీఎస్ గురువారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం (సీతమ్మధార)కు చెందిన కుడుముల పాండు రంగారావు అలియాస్ సన్నీ నాయుడు (32) జల్సాలకు అలవాటు పడి మోసాలను వృత్తిగా ఎంచుకున్నాడు. ఈ క్రమంలో మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని కట్టేదాన్, పద్మశాలీపురానికి చెందిన జెట్ల శ్రీవాణి అనే మహిళకు ఇన్‌స్టాగ్రామ్, 'ఈజ్' డేటింగ్ యాప్ ద్వారా పరిచయమయ్యాడు. తాను ఒక ప్రముఖ ఫిల్మ్ ప్రొడ్యూసర్ కొడుకునని, ఫైనాన్స్ బిజినెస్‌కు మేనేజింగ్ డైరెక్టర్ అని నమ్మబలికాడు. ఆమెకు తమ కంపెనీలోనే మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. బాధితురాలి నమ్మకాన్ని ఆసరాగా




చేసుకుని, జూన్ 1న అత్యవసరమంటూ ఆమె నుండి రూ. 7,500 ఆన్‌లైన్‌లో తీసుకున్నాడు. మరుసటి రోజు (జూన్ 2న) ఉద్యోగ విషయాలు మాట్లాడాలంటూ నేరుగా కట్టేదాన్‌లోని బాధితురాలి ఇంటికి వచ్చాడు. కాసేపు మాట్లాడిన తర్వాత బాధితురాలు అతనికి తాగడానికి నీళ్లు తీసుకురావడానికి లోపలికి వెళ్ళింది. ఇదే అదనుగా భావించిన పాండురంగారావు.. అద్దం ముందు ఉంచిన బాధితురాలి బంగారు మంగళసూత్రాన్ని గుట్టుచప్పుడు కాకుండా దొంగిలించి, బయట కారుతో సిద్ధంగా ఉన్న తన డ్రైవర్ పెరియన్నన్ అలియాస్ కుమార్ (తమిళనాడు)తో కలిసి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కొత్త చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గురువారం అందిన నమ్మకమైన సమాచారం, సాంకేతిక ఆధారాల (టెక్నికల్ ఎవిడెన్స్ ) సహాయంతో నిందితులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి చోరీ సొత్తుతో పాటు మణప్పురం ఫైనాన్స్ గోల్డ్ లోన్ రశీదు, మూడు మొబైల్ ఫోన్లు, డెబిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. సోషల్ మీడియా, డేటింగ్ యాప్‌లలో పరిచయమయ్యే అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్ పౌరులకు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ స్నేహితులకు వ్యక్తిగత వివరాలు, ఆధార్ కార్డులు, నివాస అడ్రస్‌లు ఇవ్వకూడదని.. వారిని ఇళ్లకు రానివ్వద్దని సూచించారు. ఉద్యోగాల కోసం చూసేవారు అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే ప్రయత్నించాలని, ఆన్‌లైన్ పరిచయాలతో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు పెట్టుకోవద్దని ఆయన హెచ్చరించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన చంద్రాయణగుట్ట ఏసిపి ఎ. సుధాకర్, మైలార్‌దేవ్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ, డిఐ మక్సూద్ అలీ, క్రైమ్ విభాగానికి చెందిన సిబ్బందిని డీసీపీ ప్రత్యేకంగా అభినందించి, రివార్డులను ప్రకటించారు.



## రాజేంద్రనగర్‌లో జనచైతన్య కాలనీ, సిరిమల్లె కాలనీ పార్కుల ప్రారంభం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**-మౌలిక వసతులతో పాటు పర్యావరణ పరిరక్షణకూ ప్రాధాన్యం**

రాజేంద్రనగర్, జూన్ 11 ( వార్త వేదిక సూర్య ) :





గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని వార్డు నెం.120 మరియు వార్డు నెం.113, సర్కిల్-19లో నూతనంగా అభివృద్ధి చేసిన జనచైతన్య కాలనీ పార్కు నెం.66 మరియు సిరిమల్లె కాలనీ పార్కును రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, ఆరోగ్యకరమైన జీవనశైలి అందించాలనే లక్ష్యంతో ఈ పార్కులను అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. జనచైతన్య కాలనీ పార్కును సుమారు రూ.29.91 లక్షల వ్యయంతో, సిరిమల్లె కాలనీ పార్కును రూ.22.34 లక్షల అంచనా వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి పార్కులను ప్రజలకు అంకితం చేశారు. అనంతరం పార్కులో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌లు, పచ్చదనం, పిల్లల ఆట వస్తువులు, ఇతర సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాలనీల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడే విధంగా మరిన్ని పార్కులు, పచ్చదనం కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు

## విద్యుత్ వ్యవస్థను దెబ్బతీసి రైతులకు నష్టం కలిగించిన దొంగల పై పోలీసుల ఉక్కుపాదం



**ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్, ఆయిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీసులు**

**కె. శివరాం రెడ్డి, డీఎస్పీ నల్గొండ**

నల్లగొండ బ్యూరో, జూన్ 11 (వార్తా వేదిక సూర్య )

జిల్లాలో ఇటీవల కాలంలో పెరుగుతున్న ట్రాన్స్ఫార్మర్లలోని కాపర్ వైర్, ఆయిల్, అల్యూమినియం వైర్ దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నార్కట్‌పల్లి పోలీసులు అప్రమత్తంగా నిఘా నిర్వహించి నిందితులను అరెస్ట్ చేసారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 17 డిసెంబర్ 2025 న ఉదయం సమయం లో నార్కట్‌పల్లిలోని కళ్యాణి స్టీల్ లిమిటెడ్ కంపెనీకి అడ్మిన్ ఇన్‌చార్జ్ గా పనిచేస్తున్న నెల్లుట్ల చందు కుమార్ తను పని చేస్తున్న కంపెనీలోని ట్రాన్స్ఫార్మర్లలో, 21 వేల లీటర్ల ట్రాన్స్ఫార్మర్ ఆయిల్, కాపర్ కాయిల్స్, 220 కె.వి ట్రాన్స్ఫార్మర్ నుండి ఓ.ఎల్.టి.సి ఆన్ లోడ్ టాప్ చేంజర్ 3 హెచ్.వి, 3 ఎల్.వి కాపర్ ఎలిమెంట్స్, కాపర్ వైర్ పోయిందని నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, నార్కట్‌పల్లి ఎస్ఐ వివిధ సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో 10 జూన్ 2026 న నార్కట్‌పల్లి గ్రామ శివారులోని ఎన్.హెచ్ - 65 రోడ్డు పై రెడ్డయ్య ఫ్యాక్టరీ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, మూడు బైక్‌లపై వస్తున్న ఐదుగురు వ్యక్తులను ఆపి తనిఖీ చేశారు. బైక్‌లకు సంబంధించిన సరైన పత్రాలు చూపించకపోవడం తో పాటు, అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు పలు ట్రాన్స్ఫార్మర్లలోని కాపర్ వైర్, ఆయిల్, అల్యూమినియం వైర్ దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు. పట్టుబడిన వారిలో హైదరాబాద్ లోని బాలాపూర్ (బర్మా క్యాంప్) కు చెందిన ఏ.1 హమీద్ హుస్సేన్, హఫీజ్ బాబా నగర్ కు చెందిన ఏ.2. జహంగీర్ ఆలం, ఏ.3 నూర్ కాసిమ్, ఏ. 4. నూరుల్ అమీన్, ఏ.5. నూరుల్ ఆలం నిధితులుగా ఉన్నారు. నేరస్తులు సుమారు 12 సంవత్సరాల క్రితం బర్మా దేశం నుండి శరణార్థులుగా భారతదేశానికి వచ్చి, కొన్ని రోజులు ఢిల్లీలో ఉండి, ఆ తరువాత తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌కు వచ్చి బాలాపూర్‌లోని రాయల్ కాలనీలో నివసిస్తూ రోజువారీ కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. వారందరు కలిసి మద్యం సేవించేవారు. ఈ క్రమంలో వారందరికీ మంచి స్నేహబంధం ఏర్పడింది. వారు కూలీ పనులు చేయగా వచ్చిన డబ్బులు వారి కుటుంబ అవసరాలకు, వారి జల్సాలకు సరిపోకపోవడంతో, వారందరు కలిసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుని, ట్రాన్స్ఫార్మర్లలో ఉన్న కాపర్ మెటీరియల్, ఆయిల్, అల్యూమినియం వైర్లను దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు.

ఈ క్రమంలో వారందరు కలిసి బైక్‌లపై మూసివేసిన కంపెనీలు, గ్రామాలకు దూరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి, రాత్రి సమయంలో గుర్తు తెలియని ఆటోలను అద్దెకు మాట్లాడుకుని వెళ్లి, పానాలు, కట్టర్ల సహాయంతో ట్రాన్స్ఫార్మర్లను కట్ చేసి వాటిలోని ఆయిల్, కాపర్ వైర్, సంబంధిత వస్తువులను దొంగిలించి ఆటోలో తీసుకెళ్లి గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముకుని, వచ్చిన డబ్బులను అందరు సమానంగా పంచుకుని వాటిని వారి కుటుంబ అవసరాలకు, జల్సాలకు వినియోగించేవారని డి.ఎస్పీ పేర్కొన్నారు. పోలీసుల విచారణ లో 1.నార్కట్‌పల్లి పి. ఎస్ పరిధిలో -- 21 వేల లీటర్ల ట్రాన్స్ఫార్మర్ ఆయిల్, కాపర్ కాయిల్స్, 220 కె.వి ట్రాన్స్ఫార్మర్ నుండి ఓ.ఎల్.టి.సి ఆన్ లోడ్ టాప్ చేంజర్ 3 హెచ్.వి,

3 ఎల్.వి కాపర్ ఎలిమెంట్స్, కాపర్ వైర్, 2.మాడ్గులపల్లి పి.ఎస్ పరిధిలో -- 200 లీటర్ల ఆయిల్, 3.మాడ్గులపల్లి పి.ఎస్ పరిధిలో -- 50 లీటర్ల ఆయిల్,వైర్, 4. చిట్యాల పి.ఎస్ పరిధిలో -- మోటార్లు, ఎలక్ట్రిక్ ఫ్యాన్లు, వైర్లు మొదలైనవి, 5. వేములపల్లి పి.ఎస్ పరిధిలో -- కాపర్ వైర్, ఆయిల్, 6. వేములపల్లి పి.ఎస్ పరిధిలో -- 200 లీటర్ల ఆయిల్, 7. వాడపల్లి పి.ఎస్ పరిధిలో -- కాపర్ వైర్ మొదలైనవి, 8. వాడపల్లి పి.ఎస్ పరిధిలో -- కాపర్ కాయిల్స్, ఆయిల్, 9. పోచంపల్లి పి.ఎస్ పరిధిలో -- కాపర్ వైండింగ్, 10. యాదగిరిగుట్ట పి.ఎస్ పరిధిలో -- కాపర్ వైర్, అల్యూమినియం, 11. రామన్నపేట పి.ఎస్ పరిధిలో-- ట్రాన్స్ఫార్మర్ ఆయిల్ 200 లీటర్లు, 12. భువనగిరి రూరల్ పి.ఎస్ పరిధిలో -- ట్రాన్స్ఫార్మర్ అంతర్గత భాగాల కు సంబంధించిన మొత్తం 12 కేసులు బయటపడ్డాయని తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.7,71,000/- నగదు, 3 బైకులు స్వాధీనం చేసుకున్నామని, నిందితులను అరెస్ట్ చేసి కోర్టు లో ప్రవేశపెట్టడం జరుగుతుందని డి.ఎస్పీ తెలిపారు.



## జీవో 15ను రద్దు చేసి చేనేతలను ఆదుకోవాలి

**- చేనేత కార్మికుల పొట్టగొడుతున్న 'జీవో 15'.. తక్షణమే ఎత్తేయాలి!**

**- బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం డిమాండ్: 15న టెస్కో కార్యాలయం ముట్టడి**

రాజేంద్రనగర్, జూన్ 11 ( వార్త వేదిక సూర్య ) :



చేనేత కార్మికుల పొట్టగొడుతున్న జీవో నంబర్ 15ను తక్షణమే రద్దు చేసి, వారి హక్కులను పరిరక్షించాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. వరంగల్ కొత్తవాడ గోపాలస్వామి గుడి వద్ద చేనేత కార్మికులు చేపట్టిన శాంతియుత నిరసన దీక్షలు 10వ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు ఫోరం ప్రతినిధులు గురువారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ శ్రీ టి. చిరంజీవులు మాట్లాడుతూ, గత పదేళ్లుగా 'జీవో 1' ప్రకారం ప్రభుత్వం 'టెస్కో' ద్వారానే చేనేత ఉత్పత్తులైన బెడ్ షీట్లు, కార్పెట్లు, టవల్స్ కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసుపత్రులు, హాస్టళ్లు, జైళ్లకు సరఫరా చేసేదన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం జీవో 15ను తెచ్చి, టెస్కోను పక్కనబెట్టి బహిరంగ టెండర్ల ద్వారా కొనుగోళ్లు జరపాలని నిర్ణయించడం దుర్మార్గ మన్నారు. దీనివల్ల గత రెండు నెలలుగా వస్త్రాల కొనుగోళ్లు నిలిచిపోయి, మగ్గాలు మూతపడి చేనేత కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 14 లోపు ప్రభుత్వం జీవో 15ను రద్దు చేయకుంటే, 15వ తేదీన హైదరాబాద్‌లోని రాష్ట్ర టెస్కో ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అప్పటికీ స్పందించకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. వీరస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్, చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రమాద వెంకన్న, టీపీసీసీ చేనేత విభాగం అధ్యక్షుడు చిప్ప వెంకటేశ్వర్లు, కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ కొణతం కృష్ణ, డాక్టర్ అవ్వార్ వేణు, చెన్న శ్రీకాంత్, ముఖ్య నాయకులు రాజగోవిందు, డాక్టర్ సూర్య కిరణ్, ప్రొఫెసర్ మురళీమనోహర్ తదితరులతో పాటు దాదాపు 600 మంది చేనేత కార్మికులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
జూన్ 12, 2026
సంపుటి : 2 సంచిక : 23
Follow:

# వైద్య చరిత్రలో మైలురాయి మన ఐకాన్ 100 బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలతో ముందడుగు

## పేదల ప్రాణాలు కాపాడటం మా లక్ష్యం
## నల్గొండ వైద్య రంగంలో మరో చారిత్రాత్మక అడుగు
## - ఐకాన్ హాస్పిటల్లో 100 మెదడు కణితుల శస్త్రచికిత్సలు విజయవంతం



నల్లగొండ బ్యూరో, జూన్ 11 (వార్తా వేదిక సూర్య )

ఒకప్పుడు మెదడు కణితి (బ్రెయిన్ ట్యూమర్) అని నిర్ధారణ అయిన వెంటనే నల్గొండ జిల్లా ప్రజలు హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. కుటుంబ సభ్యులను వదిలి, నెలల తరబడి అక్కడ ఉండాల్సి రావడం, లక్షల రూపాయల వైద్య ఖర్చులు భరించడం అనేక కుటుంబాలకు తీవ్రమైన ఆర్థిక,మానసిక భారంగా మారేది.ఆ పరిస్థితిని మార్చాలనే సంకల్పంతో నల్గొండలోనే అత్యాధునిక న్యూరో సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఐకాన్ హాస్పిటల్ నేడు మరో అరుదైన మైలురాయిని చేరుకుందని ఐకాన్ వైద్య బృందం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇప్పటివరకు 100 బ్రెయిన్ ట్యూమర్ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి, రోగులందరినీ చికిత్స అనంతరం ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేయడం నల్గొండ వైద్య చరిత్రలో ఒక విశేష ఘట్టంగా నిలిచింది.ఈ వంద కేసులో సాధారణ శస్త్రచికిత్సలతో పాటు అత్యంత క్లిష్టమైన, ప్రాణాపాయ స్థితిలో ఉన్న మెదడు కణితి కేసులు కూడా ఉన్నాయి. హైదరాబాద్లో ఇలాంటి చికిత్సలకు దాదాపు 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు అయ్యే సందర్భాలు ఉన్నప్పటికీ, ఐకాన్ హాస్పిటల్లో అదే స్థాయి వైద్య సేవలను చాలా తక్కువ ఖర్చుతో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం. మా లక్ష్యం కేవలం శస్త్రచికిత్సలు చేయడం కాదు – గ్రామీణ మరియు పట్టణ ప్రజల మధ్య ఉన్న వైద్య అసమానతను తగ్గించడం. ప్రపంచ స్థాయి సాంకేతికత, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, అత్యాధునిక పరికరాలు మరియు అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ రాజేష్ గారు మరియు డాక్టర్ శశాంక కోడ, డాక్టర్ సాయి మౌనికి చెరుకూరి, డాక్టర్ సాయి లావణ్య కడిమి నేతృత్వంలోని న్యూరో సర్జరీ, క్రిటికల్ కేర్ బృందంతో పెద్ద నగరాల్లో లభించే చికిత్సను నల్గొండ ప్రజలకు వారి సొంత జిల్లాలోనే అందించాలనే ప్రయత్నమే ఈ విజయానికి కారణం.శ్రీప్రతి విజయవంతమైన శస్త్రచికిత్స వెనుక ఒక కుటుంబం తిరిగి ఆశను పొందింది. ఒక తల్లి తన పిల్లల వద్దకు చేరుకుంది, ఒక తండ్రి తన బాధ్యతలను తిరిగి స్వీకరించాడు. ఒక యువకుడు తన భవిష్యత్తును మళ్లీ నిర్మించుకునే అవకాశం పొందాడు. ఈ 100 కేసులు కేవలం సంఖ్య కాదు 100 కుటుంబాలకు తిరిగి లభించిన ఆశ, ఆనందానికి ప్రతీక.ఈ ప్రయాణంలో మాపై నమ్మకం ఉంచిన రోగులు, వారి కుటుంబ సభ్యులు, నల్గొండ ప్రజలు, వైద్యులు మరియు మా మొత్తం సిబ్బందికి ఐకాన్ హాస్పిటల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.భవిష్యత్తులో కూడా మరింత అధునాతన న్యూరో సర్జరీ సేవలు, అత్యవసర మెదడు మరియు వెన్నుపూస చికిత్సలు, అత్యుత్తమ వైద్య ప్రమాణాలతో నల్గొండ ప్రజలకు అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాము. “పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమైన అత్యాధునిక వైద్యం ఇప్పుడు నల్గొండ ప్రజలకు వారి ఇంటి వద్దే అందుబాటులో ఉంది- ఇదే ఐకాన్ హాస్పిటల్ సంకల్పం”అని వారు అన్నారు.






# ఖరీఫ్ సీజన్ కు రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

## ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, జూన్ 11 (వార్తా వేదిక సూర్య )

రానున్న ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు సమృద్ధిగా రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు. నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, సరఫరా పరిస్థితులు మరియు రైతుల అవసరాలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

# జిల్లా పోలీస్ అధికారులతోఎస్పీ శరత్ చంద్ర పవార్ క్రైమ్ రివ్యూ సమావేశం

## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశం .
## నేర నియంత్రణలో నిర్లక్ష్యానికి తావులేదు జిల్లా ఎస్పీ




నల్గొండ టౌన్ జూన్ 11 వార్తా వేదిక సూర్య

జిల్లాలో నమోదవుతున్న వివిధ నేరాలపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తూ, పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన క్రైమ్ రివ్యూ సమావేశానికి డీఎస్పీలు, సీఐలు,ఎస్ఐలు మరియు వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన గ్రేవ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, ప్రతి కేసులో నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు, జరిగిన ప్రతి దొంగతనం కేసులో ప్రాపర్టీ డిటెక్షన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

దొంగతనాల నియంత్రణలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేర ప్రబల ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రాత్రి పహారా విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాలు, కాలనీలు, వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్లలో అధిక సంఖ్యలో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగేలా ప్రజాప్రతినిధులు, కాలనీ సంఘాలు మరియు వ్యాపార వర్గాల సహకారం తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు నేరస్తులను గుర్తించడంలో, కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు ప్రతి కేసులో “క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్” పాటించాలని, శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సాక్ష్యాలు, సీసీటీవీ ఫుటేజీలు, డిజిటల్ డేటా సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యం, ఆలస్యం లేకుండా చట్టపరమైన నిబంధనల ప్రకారం సమయానికి చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు.కోర్టు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి కేసుకు సంబంధించి సీసీ నంబర్లు తీసుకోవాలని సూచించారు.

క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్ (జజుచీూ) డేటాను తప్పనిసరిగా నవీకరించాలని, మాన్యువల్ రికార్డులు మరియు సీసీటీఎన్ఎస్ నమోదుల మధ్య ఉన్న వ్యత్యాసాలను వెంటనే సరిచేయాలని తెలిపారు. డేటా నమోదు విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని హెచ్చరించారు. దీనివల్ల కోర్టులపై భారం తగ్గడంతో పాటు ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని పేర్కొన్నారు.

సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్లైన్కు ఫిర్యాదు చేయాలని లేదా ఎన్సీఆర్పీ (చీజుౌ) పోర్టల్ ద్వారా సమాచారాన్ని అందించాలని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.

మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీ షీటర్ల పర్యవేక్షణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, గంజాయి మరియు మాదక ద్రవ్యాల నియంత్రణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డి.ఇ.ఓ మారిన నల్లగొండ జిల్లా విద్యాశాఖలో ఉపాధ్యాయుల డిప్యూటేషన్ల శని మారలే

## ప్రజాప్రతినిధులకు పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముఖ్యమా ?
## ఉపాధ్యాయుల వ్యక్తిగత ప్రయోజనాలు ముఖ్యమా ?
## ఎస్ . ఎఫ్. ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్

నల్లగొండ బ్యూరో, జూన్ 11 (వార్తా వేదిక సూర్య )



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నల్లగొండ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా విద్యాశాఖ లో గతం లో నల్లగొండ జిల్లా లో పనిచేసిన జిల్లా విద్యాశాఖ అధికారి అనేక ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని కోరుతూ చాలా సుదీర్ఘ పోరాటం నడిపితే రాష్ట్ర ప్రభుత్వం డి . ఇ.ఓ బదిలీ ల నేపథ్యం లో పాత డిఈవో యాదాద్రి భువనగిరి జిల్లా కు బదిలీ అయిన నల్లగొండ జిల్లా కు నూతన జిల్లా విద్యాశాఖ అధికారి వచ్చిన నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అక్రమ డిప్యూటేషన్లు ఆగడం లేదు. ఉపాధ్యాయులు ప్రభుత్వ వేతనాన్ని పోందుతూ గ్రామీణ ప్రాంతాల్లో వున్న ఎస్. సి, ఎస్. టి, బి.సి మైనారిటీ, పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి. అనే ఆలోచనలు ప్రభుత్వ ఉపాధ్యాయులు చేయకుండా ఉపాధ్యాయుల వారి వ్యక్తిగత ప్రయోజనాలు, అవసరాల కోసం ప్రజాప్రతినిధుల సిఫార్సుల తో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల మూసివేత కు కారణం అవుతున్నా కూడా నల్లగొండ జిల్లా డిఈవో విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఇలాంటి తప్పిదాలు చేస్తే నల్లగోండ వ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి బలమైన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఇటీవల కాలంలో దేశంలోనే ప్రభుత్వ పాఠశాలల మూసివేతల లో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో ఉంటే ఏ విద్యాశాఖ అధికారి వచ్చిన మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి పునః ప్రారంభిస్తామని ఆలోచన చేయకుండా డిప్యూటేషన్లకే మొదటి ప్రాధాన్యమిస్తే నల్గొండ జిల్లా వ్యాప్తంగా జిల్లా విద్యాశాఖ అధికారి ని ఎక్కడిక్కడ అడ్డుకుంటాం అని విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ . ఎఫ్ ఐ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, ముస్కు రవిందర్,జగదీష్,లోహి, ఝూన్సీ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



## పాఠశాల ఆధునీకరణ చేసిన శ్రీ చరణ్కు ఘన సన్మానం
## మండల విద్యాధికారి జి. శారద ప్రశంసలు

నల్లగొండ బ్యూరో, జూన్ 11 (వార్తా వేదిక సూర్య )

మర్రిగూడ మండల పరిధిలోని దామెర భీమనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సరికొత్త రూపుతో తీర్చిదిద్దిన కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి జి. శారద పేర్కొన్నారు. పాఠశాల తరగతి గదుల లోపల, బయట గోడలకు రంగులు వేయించి, విద్యాపరమైన ఆకర్షణీయ చిత్రాలను రూపొందించడం, ప్రహరీ గోడను అందంగా తీర్చిదిద్దడం, అలాగే పాఠశాల గ్రంథాలయానికి విద్యార్థుల కోసం సౌకర్యవంతమైన ఐరన్ డెస్క్-బెంచ్లను సమకూర్చడం ద్వారా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ సుమారు రూ.4.5 లక్షల వ్యయంతో పాఠశాలను కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో కళాత్మకంగా అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా గురువారం దామెర భీమనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి జి. శారద, ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం, గ్రామ సర్పంచ్ జిల్లా అలివేలు కృష్ణయ్య, ఉపసర్పంచ్ ఏ. లింగయ్య, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు కలిసి శ్రీ చరణ్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి. శారద మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధినే ధ్యేయంగా తీసుకుని విశిష్ట సేవలు అందిస్తున్న కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ అభినందనీయుడని కొనియాడారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుతూ, విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తూ అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం కృషి ప్రశంసనీయమని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.

ఈ సన్మాన కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జే. రూప్సింగ్, స్థానిక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బిట్టు శ్రీనివాస్, ఉపాధ్యాయులు మంజులత, సభావత్ వెంకట్ కుమార్, మీనా కుమారి, సంజీవరావు, గిరి వెంకటయ్య, ఫరంగి, స్వరూప, నుస్రత్ బేగం, సికిందర్, వార్డు సభ్యులు సురేష్, రమేష్, గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 17 న నల్గొండ జిల్లా కు రాష్ట్ర ముఖ్యమంత్రి...

## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ

నల్లగొండ బ్యూరో, జూన్ 11 (వార్తా వేదిక సూర్య )

ఈనెల 17 న రాష్ట్ర ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా పర్యటనకు రానున్నందున పర్యటన ఏర్పాట్ల విషయమై గురువారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ లు సంబంధిత శాఖల అధికారులతో కలిసి నల్గొండ జిల్లా, కనగల్ సమీపంలో ఏర్పాట్లను పరిశీలించారు. కనగల్ వద్ద సుమారు 14,500 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న దృష్ట్యా, అలాగే ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లపై, బహిరంగ సభ నిర్వహణ ఏర్పాట్లు, హ్యాం రోడ్ల పైలాన్ ఏర్పాటుకై స్థలాన్ని పరిశీలించారు. ముందుగా కనగల్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల సమీపంలో వెనకవైపు ఉన్న స్థలాన్ని బహిరంగ సభ కోసం పరిశీలించారు. అంతేకాక గోదాం పక్కన దేవరకొండ రోడ్డు వద్ద హ్యాం రోడ్ పైలాన్ ఏర్పాటు కై పరిశీలించారు. దీంతోపాటు, బహిరంగ సభ స్థలాన్ని,వాహనాల పార్కింగ్ స్థలాన్ని, అలాగే హెలిప్యాడ్ స్థలాలను పరిశీలించారు. దీంతోపాటు, చెట్ల చెన్నారం వద్ద హెలిప్యాడ్ కు,ధర్వేశిపురం వద్ద కూడా హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థలాలను పరిశీలించారు. ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం, బహిరంగ సభ,హ్యాం రోడ్ల పైలాన్ హెలిపాడు స్థలాలపై రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి దృష్టి తీసుకు వెళ్లిన తర్వాత బహిరంగ సభ నిర్వహించే ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా బహిరంగ సభకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఇబ్బందులు ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీతో కోరారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కనగల్ తో పాటు, ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ దర్శనం ఉన్నందున అక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాల మళ్లింపు వంటి వాటిపై కూడా చర్చించారు. బహిరంగ సభ వేదిక, టెంట్లు, కుర్చీలు, అలాగే భారీకేడ్లు ,సభాస్థలి, పైలాన్ నిర్మాణం తదిత అంశాలపై కలెక్టర్,ఎస్పీలు పరిశీలించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి ,డి ఈ గణేష్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.




# పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి "వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించాలి" - డాక్టర్ ఇర్ఫాన్ ఆక్షన్‌ఎయిడ్ ప్రోగ్రామ్ లీడ్**




**భువనగిరి /వార్త వేధిక సూర్య :-** పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతీ ఒక్కరు బాధ్యతగా భావించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆక్షన్‌ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కేంద్రంలోని వెటర్నరీ శాఖ మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఆర్డీవో టి నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పీవీ రమణారెడ్డి, జిల్లా వెటర్నరీ అండ్ అనిమల్ అస్బెండరీ అధికారి డాక్టర్ కె. రమేష్ లు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో రసాయనాలను క్రమంగా తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడటం చేయడం అవసరమని అన్నారు. రోజు రోజుకు ప్లాస్టిక్ వాడకం పెరిగిపోవడం బాధాకరమని ప్లాస్టిక్ సంచులు, కవర్లు వాడిన తర్వాత గడ్డిలో వేయడం వల్ల పశువులు, మూగ జీవాలు తినడం వల్ల వాటి ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తుంది అని అన్నారు.ముఖ్యంగా రసాయనాల నియంత్రణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ప్రతీ ఒక్కరు భాద్యతగా తీసుకోవాలని అన్నారు.ఆక్షన్‌ఎయిడ్ ప్రోగ్రామ్ లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల ముఖ్యంగా వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం ఉంటుందని తద్వారా ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు.

పర్యావరణ మార్పుల వల్ల భూమి వేడెక్కడం, భూగర్భ జలాలు అడుగంటడం, అడవులు క్రమంగా తగ్గిపోవడం వంటి పరిస్థితులను చూస్తున్నామని భవిష్యత్ చాల ప్రమాదకరంగా ఉంటుందని ఇందుకోసం ప్రతిఒక్కరు సామాజిక భాద్యతగా పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడుకోవాలని అన్నారు.ఇందుకోసం ఆక్షన్‌ఎయిడ్ పని చేస్తున్న ప్రాంతాలలో గ్రామ స్థాయి నుండి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం సమన్వయం చేయగా ఎల్ఆర్పీ ప్రతినిధులు వివిధ సంస్థల నాయకులు బట్టు రామచంద్రయ్య, కె. శ్రీశైలం, వినోద్, ఎల్ఆర్పీ ప్రతినిధులు జె. కవిత. టి. చంద్రకళ, అనూష, శిరీష, ప్రసంగించగా యాభై మంది పాల్గొన్నారు.




# సుంకిశాలలో బడిబాట




**వలిగొండ, జూన్ 11 ( వార్తా వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో గురువారం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బుగ్గా రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలకు చేర్పించాలని, పాఠశాలలో అన్ని వసతులు కలిగి ఉన్నాయని అదేవిధంగా విద్య బోధన నాణ్యమైనదిగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బుగ్గారెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, ఆయాజ్ అహ్మద్ అలీ ,గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి

**- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం**

**మోత్కూరు, (అడ్డగూడూరు) జూన్ 11 ( వార్త వేదిక సూర్య ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవులల్లో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చోటు కల్పించకపోవడం తీవ్ర నిరాశకు గురి చేసిందని జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అడ్డగూడూరు మండల కేంద్రంలో నాయి బ్రాహ్మ ణ సేవా సంఘం మండల ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో అనేక సభలల్లో నాయి బ్రాహ్మణ వృత్తిని నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి గొప్పగా కొనియాడి నప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత రెండున్నర ఏళ్ళు దాటిన ఆ వర్గంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మండి పడ్డారు. నాయి బ్రాహ్మణుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రత్యేక నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, ఆ కార్పొరేషన్‌కు నాయి బ్రాహ్మ ణ వర్గానికే చెందిన వ్యక్తిని చైర్మన్‌గా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ఆ నిధులు నేరుగా నాయి బ్రాహ్మణ కుటుంబాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రాజకీయ ప్రమేయం లేకుండా కార్పొరేషన్ ద్వారా పేద నాయి బ్రాహ్మణ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, వృత్తి ఆధారిత సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల కార్యదర్శి పయ్యావుల మత్స్య గిరి, మండల నాయకులు పయ్యావుల అంజయ్య, ఏపూరి రాములు,



మల్లేశం,రమేష్ ,బుగ్గ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# జిపిఓ, రెవెన్యూ అధికారులపై దాడి చేసిన వ్యక్తులనుకఠినంగాశిక్షించాలి

**- గ్రామ పాలన.ఆఫీసర్స్ అసోసియేషన్ సెక్రటరీ.జనరల్ వీరన్న**



**మోత్కూరు, జూన్ 11 ( వార్త వేదిక సూర్య);** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ చెరువులో అక్రమంగా మొరం మట్టిని తరలిస్తున్న వ్యక్తులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆపడానికి వెళ్లిన గ్రామ పాలన అధికారి (జిపిఓ) నర్సింహ్మ స్వామి,ఇతర రెవెన్యూ అధికారులపై దాడి చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ దాసరి వీరన్న ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ రెవిన్యూ చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై తాము విధులలో బాగంగా అడ్డుకుంటే తమపై అక్రమార్కులు దాడులు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అక్రమాలకు పాల్పడుతూ తమ జిపిఓలపై కొంతమంది దాడులు చేస్తున్నారని, జిపిఓలపై దాడులు పాల్పడుతున్న ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని వీరన్న కోరారు.

# బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**మోత్కూరు, జూన్ 11 ( వార్త వేదిక సూర్య ):** బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జస్ట్ రైట్స్ వారి సౌజన్యంతో స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాల కార్మికుల నిర్మూలన, అక్రమ రవాణా, డ్రగ్స్ నివారణ, బాల్య వివాహాల నిర్మూలన, డ్రాప్ అవుట్ పిల్లల అంశాలను ప్రస్తావిస్తూ బాల్యం పిల్లల హక్కు అని బాలల హక్కులు కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా చొరవ చూపాలన్నారు. బడి ఈడు పిల్లలంతా బడిలో ఉండే విధంగా స్వచ్ఛంద సంస్థలు, యువకులు, ఉపాధ్యాయులు ముందుకు రావాలని కోరారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి చెరువు కట్ట ( శ్రీకాంతాచారి) చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశానికి జి. ప. ఉ.పా. ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి సభ్యులు కునగళ్ళ మల్లేశం, రిటైర్డ్ ఉపాధ్యాయులు అవిశెట్టి అవిలిమల్లు, అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, బిసి రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు ఎల్ రఘువర్ధన్ నర్సింగరావు, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్న, ఉపాధ్యాయులు రాంబాబు, స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య, ప్రతినిధి కే అశ్విని అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**- గుండు వెంకటనర్సు**

**సిపిఎం మండల కార్యదర్శి**



**మోత్కూరు, జూన్ 11 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న నూతనంగా 2 లక్షల మందికి ఆసరా కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల మ్యానిపేస్టో లో వృద్దులకు వితంతువులకు ఇస్తున్న ఆసరా 2000 రూపాయల పెన్షన్లు రూ 4016 లు, వికలాంగులకు ఇస్తున్న 4000 ల పెన్షన్లను రూ 6000 లకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన పేరుతో అర్హులైన వారి నుండి చేయూత కొత్త పెన్షన్ల కోసం ధరఖాస్తులు తీసుకున్నారని తెలిపారు. ఇప్పటికి దాదాపు 30 నెలలు గడచిన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా జూన్ 2న రాష్ట్రంలో రెండు లక్షల మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించి మాట తప్పారని అన్నారు. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో లబ్ధిదారులు కొత్తగా ఆసరా పెన్షన్ మంజూరు కోసం మళ్ళీ దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదన్నారు. ఇప్పటికైనా అర్హులైన లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

**- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కు వినతి**



**మోత్కూరు,. (అడ్డగూడూరు) జూన్ 11 ( వార్త వేదిక సూర్య ):** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం, విజెఎస్, బి.ఆర్.ఎస్. నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు అడ్డగూడూరు మండల కేంద్రానికి వచ్చిన జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి కి ఆయా పార్టీల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, తద్వారా పేద ప్రజలకు సరైన వైద్యం అందటం లేదన్నారు. జిల్లాలో వెనుకబడిన మారుమూల ప్రాంతమైన అడ్డగూడూరు మండల కేంద్రంలో ఉన్న ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని అదనపు కలెక్టర్ ను ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్లంబట్ల శ్రీనివాసరావు, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు దప్పు గోపి, బిఆర్ఎస్ మండల నాయకులు చిప్పలపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలో మగ్గం చేనేత కార్మికులకు సభ్యత్వం ఇవ్వనంటున్నారు సారు



**( యాదాద్రి భువనగిరి బ్యూరో ),జూన్ 11 వార్త వేదిక సూర్య :** మగ్గం చేనేత కార్మికులకు సొసైటీలో సభ్యత్వం ఇచ్చేది లేదు అధికారం తమకు లేదని పేర్కొంటూ దరఖాస్తులను తిరస్కరించారని జిల్లా చేనేత సహకార అధికారులకు బాధితులు ఫిర్యాదు చేశారు. భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో జియో టాగ్ నంబర్ కలిగి ఉన్నదాదాపు 60 మంది చేనేత కార్మికులు మగ్గాలపై పోచంపల్లి చీరలు నేస్తూ జీవితం గడుపుతున్నారు. వారంతా భువనగిరి చేనేత సహకార సంఘంలో తమకు సభ్యత్వం కావాలని దరఖాస్తు చేసుకోగా సభ్యత్వం ఇచ్చే అధికారం మాకు లేదు అని పాలకవర్గం సంఘం లెటర్ ప్యాడ్ పై రాసిచ్చారని అధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో దరఖాస్తు చేసుకోగా సభ్యత్వాలు ఇస్తామని హామీ ఇచ్చిన సంఘమ అధ్యక్షులు తమ ఇవ్వకుండా వారికి నచ్చిన వారికి ఇస్తూ చనిపోయిన వారి స్థానంలో కులవృత్తిలో లేని వారికి సభ్యత్వం ఇస్తూ దగా చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘంలో ఓటు హక్కు కల్పించకున్నా కనీసం సభ్యత్వం ఇప్పించి రసీదులు ఇవ్వాలని కోరారు. అధికారులు ఈ విషయంలో కలగజేసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులను కలిసిన వారిలో చేనేత కార్మికులు సురేష్, అంబికా, స్వరూప, హరిత, చంద్రకళ, బడుగు శంకర్, యాదగిరి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
జూన్ 12, 2026
సంపుటి : 2, సంచిక : 23
Follow:




# టీపీసీసీ ఆధ్వర్యంలో బూతు లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ

**- పాల్గొన్న బీర్ల అయిలయ్య, చామల కిరణ్ కుమార్, సచిన్ సావంత్**





**యాదగిరిగుట్ట జూన్ 11 (వార్త వేదిక సూర్య) :** పట్టణంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఏ ) ల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావడం, అనర్హుల పేర్ల తొలగింపు, వివరాల సవరణ వంటి అంశాలపై బి ఎల్ ఏ లకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి మరియు తెలంగాణ ఇన్‌చార్జి సచిన్ సావంత్, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా బి ఎల్ ఏ లు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేరు లేదా ఇతర వివరాల్లో ఉన్న తప్పులను సరిచేయించే ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అలాగే, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. పార్టీ శ్రేణులు, బి ఎల్ ఏ లు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓటు హక్కు వినియోగంపై ప్రతి కుటుంబానికి సమాచారం చేరవేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, బి ఎల్ ఏ లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ అనంతరం ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన సందేహాలను నాయకులు నివృత్తి చేసి, కార్యాచరణపై మార్గనిర్దేశం చేశారు.

# యాదగిరిగుట్ట దేవాలయంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియకు విశేష స్పందన

**యాదగిరిగుట్ట జూన్ 11 (వార్త వేదిక సూర్య) :** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన అభ్యర్థుల ఎంపిక కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం, గురువారం నిర్వహించిన స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూలకు మొత్తం 360 మంది అర్హులైన అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు పంపగా వాటిలో 225 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. బుధవారం నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో పరిచారక (ప్రధాన ఆలయం), డోలు, శృతి, సహాయ పాచక (రామానుజన కూటం), సహాయ పాచక (బ్రాహ్మణ సత్రం) విభాగాలకు సంబంధించిన 39 పోస్టుల కోసం 193 గాను, 121 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. గురువారం పరిచారక (శివాలయం), సన్నాయి, తాళం, సహాయ పాచక (అన్నదానం), సహాయ పాచక ( ప్రసాద విక్రయం) విభాగాలకు సంబంధించిన 18 పోస్టుల కోసం 167 గాను, 104 మంది అభ్యర్థులు ఎంపిక ప్రక్రియకు హాజరయ్యారని, దేవస్థాన సేవల నిర్వహణను మరింత సమర్థవంతంగా, భక్తులకు నాణ్యమైన సేవలు అందించే దిశగా అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేయుటకు పారదర్శక విధానమును అవలంబించుటలో ఇది ఒక ప్రధాన భాగమని కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా, నిష్పాక్షికంగా నిర్వహించబడిందని పేర్కొన్నారు. అభ్యర్థులు చూపిన ఆసక్తి, స్పందన పట్ల దేవస్థానం కృతజ్ఞతలు తెలియజేస్తూ, తుది ఎంపిక ఫలితాలను ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనల ప్రకారం త్వరలో ప్రకటిస్తామని కార్యనిర్వహణాధికారి వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**



**( యాదాద్రి భువనగిరి బ్యూరో ) జూన్ 11 వార్త వేదిక సూర్య :** గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత అమలు, ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ పనులు, సెర్ప్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. .జిల్లాలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, మొదటి విడత నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఇప్పటి వరకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించని లబ్ధిదారుల వివరాలను పరిశీలించి, అట్టి స్థానంలో ఇళ్లు మంజూరు కాని కొత్త లబ్ధిదారులను గుర్తించి వారి వివరాలను వెంటనే అందజేయాలని సంబంధిత అధికారులను అధికారులను ఆదేశించారు. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక నిర్వహిం చాలని సంబంధిత అధికారులకు సూచించారు. పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, లబ్ధిదార ులకు సకాలంలో డబ్బులు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం పనులను సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న మెటీరియల్ కాంపోనెంట్ పనులను నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు, పనుల బిల్లుల చెల్లింపులు, భౌతిక పురోగతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాలలో పెండింగ్ పనులను త్వరత గతిన పూర్తి చేయాలన్నారు. అలాగే సెర్ప్ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, మహిళా సంఘాల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన, ఆర్థిక సాధికారతకు సంబంధించిన అంశాలపై సమీక్షించి, లక్ష్య సాధనకు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గుడిసెలను గుర్తించి వెంటనే అట్టి నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పిడి హౌసింగ్ అలివేలు, పంచాయతీ రాజ్ అధికారి దాసయ్య, అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్, ఎంపీడీవోలు, ఏ. ఈ లు, ఏపీఎంలు , తదితరులు పాల్గొన్నారు.




# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**యాదగిరిగుట్ట జూన్ 11 (వార్త వేదిక సూర్య) :** ఆలేరు నియోజకవర్గం పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి పథకం లబ్ధిదారులకు చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య తన కార్యాలయం వద్ద లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తున్న పథకాలలో కళ్యాణ లక్ష్మి ఒక ముఖ్యమైన పథకమని తెలిపారు.

ఈ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కుమార్తెల వివాహ సమయంలో ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ భరోసా కల్పిస్తున్నదని అన్నారు . ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు సమన్వయంతో కొనసాగుతున్నాయని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మాటూరు టు వర్టూరు రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

**- గుంతలమయమైన రహదారిపై స్వయంగా నిలబడి మొరం పోయించిన సర్పంచ్ జెన్నే సిద్ధులు**




**మోటకొండూరు, జూన్ 11 (వార్త వేధిక సూర్య ):** –మోటకొండూరు మండల పరిధిలోని మాటూరు నుండి వర్టూరు వెళ్లే ప్రధాన రహదారిపై తీవ్రమైన రవాణా ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో మాటూరు సర్పంచ్ సిద్ధులు గురువారం నాడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గత కొంతకాలంగా ఈ రహదారి పూర్తిగా దెబ్బతిని, పెద్ద పెద్ద గుంతలు పడటంతో నిత్యం ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి అశ్రద్ధ వహిస్తే ఘోర ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటాన్ని గమనించిన స్థానిక గ్రామస్తులు, ప్రయాణికులు తమ ఇబ్బందులను జెన్నే సిద్ధులు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల విజ్ఞప్తిపై తక్షణమే స్పందించిన ఆయన.. రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. గురువారం నాడు సదరు రోడ్డుపై స్వయంగా క్షేత్రస్థాయిలో నిలబడి, ట్రాక్టర్ల ద్వారా ప్రమాదకరమైన గుంతలలో మొరం (మట్టి) పోయించి రోడ్డును సమం చేయించారు. దీనివల్ల ఇరు గ్రామాలకు వెళ్లే వాహనదారులకు, ప్రయాణికులకు పెద్ద ఉపశమనం లభించింది. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి తాత్కాలికంగానైనా రోడ్డు గుంతలు లేకుండా చేసిన సర్పంచ్ జెన్నే సిద్ధులు ని మాటూరు మరియు వర్టూరు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు

# స్వామివారికి వైభవంగ లక్ష పుష్పార్చన



**యాదగిరిగుట్ట జూన్ 11 (వార్త వేదిక సూర్య) :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని స్వామి, అమ్మవార్లకు నిత్య పూజల అనంతరం ఆలయ అర్చకులు వైభవంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు. స్వామి అమ్మవార్లను బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి వివిధ రంగురంగు పూలతో స్వామి, అమ్మవార్లకు లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర చార్యులు, వెంకన్నచార్యులు, మురళి చార్యులు, అనిల్ కుమార్ చార్యులు, ప్రశాంత్ చార్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**